వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 348 శనివారం | 10 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



# యోగి రెడ్డికి అశ్రునివాళి

- డేరింగ్ జర్నలిస్టుగా గుర్తింపు
- కన్నీటి పర్యంతమైన బంధువులు, పాత్రికేయులు
- జనగామలో అంత్యక్రియలు



# రాష్ట్ర అధ్యక్షుడిగా రాజ్ కుమార్‌ని గెలిపిద్దాం

పద్మశాలి కులస్తులంతా ఏకమై తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న వల్లకాటి రాజ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బాసాని చంద్రప్రకాష్ కోరారు. ఈనెల 18న జరిగే ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేసుకున్న పద్మశాలి సోదరులంతా విధిగా పాల్గొని ఆయనకు అఖండ మెజార్టీ సాధించి పెట్టాలన్నారు. శాయంపేట మండల కేంద్రంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ముఖ్య నేతలు చందా మల్లయ్య, వేముల బాలరాజు, బాల్నే శరత్, కందగట్ల నరహరి, మచ్చ సుధాకర్ రావు, మామిడి శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

– వరంగల్ వాయిస్, శాయంపేట








- కనిపించని స్వచ్ఛదనం-పచ్చదనం
- ఫొటో ఫోజులకే పరిమితం
- టార్గెట్‌ను పట్టించుకోని ప్రభుత్వ శాఖలు
- ఇంటింటికీ పంపిణీ చేయని మొక్కలు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు

# మమ అనిపించారు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమం అభాసుపాలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈనెల 5నుంచి 9 వరకు మొత్తం ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల హంగామా కనిపించింది తప్ప ఎక్కడకూడా ఆశించిన మేర మొక్కలు నాటలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ, మునిసిపల్ శాఖలు మినహా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు దీనిని సీరియస్ గా తీసుకోలేదని, అందుకే ఆశించిన లక్ష్యం నెరవేరలేదని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఏడు 1.55కోట్ల మొక్కలు నాటాలని టార్గెట్‌గా నిర్ణయించగా పై రెండు శాఖల ద్వారానే కోటి వరకు మొక్కలు నాటినట్లు ప్రచారం సాగుతోంది. మిగతా శాఖల అధికారులెవ్వరూ ఇందులో భాగస్వాములు కాలేదన్న విమర్శలున్నాయి. ఇక నిధుల లేమితో నీరసించిన మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం మచ్చుకైనా కానరాలేదు. - వరంగల్ వాయిస్, వరంగల్

# మమ అనిపించారు



**కనిపించని స్వచ్ఛదనం-పచ్చదనం**

**ఫొటో ఫోజులకే పరిమితం**

**టార్గెట్‌ను పట్టించుకోని ప్రభుత్వ శాఖలు**

**ఇంటింటికీ పంపిణీ చేయని మొక్కలు**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అడవిని మనం రక్షిస్తే..అది మనల్ని సంరక్షిస్తుంది. వర్షాలు సమృద్ధిగా కురవడానికి అడవులే కీలకం. వాతావరణ సమతుల్యతను కాపాడుతోంది. అయితే రోజు రోజుకూ తగ్గిపోతున్న అడవుల విస్తీర్ణాన్ని పెంచేందుకు 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి ఏడు రెండు కోట్ల మొక్కలు నాటాలన్న టార్గెట్ గా నిర్ణయించుకున్నారు. ఈ ఏడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1.55 కోట్ల మొక్కలు నాటాలని టార్గెట్ పెట్టుకున్నారు. జనగామ జిల్లాలో అటవీ విస్తీర్ణం అతి తక్కువగా ఉన్నందున ఏడు కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సహకరించని ప్రభుత్వ శాఖలు..

అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల భాగస్వామ్యంతో ప్రతి ఏడు లక్ష్యాన్ని చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ ఏడు మాత్రం రెవెన్యూ, మునిసిపల్ శాఖలకు చెందిన అధికారుల మినహా ఇతరులెవ్వరూ పచ్చదనం కార్యక్రమంలో పాల్గొనలేదన్న విమర్శలున్నాయి. ఇతర శాఖల అధికారులు మొక్కలు నాటేందుకు కనీస ఉత్సాహం కూడా చూపలేదని, అందుకే అనుకున్న లక్ష్యాలను చేరుకోలేక పోయామని ఒక అధికారి ప్రటించారు. నగరంలోని అనేక డివిజన్లలో మొక్కలు నాటిన దాఖలేలేవని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా పూర్తి చేశారంటున్నారు.

## డివిజన్లలోనూ అంతంతే..

నగరంలోని 66 డివిజన్లలో పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమాన్ని విజయవంత చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. మెప్మా ఆర్పీలు, ఎస్ హెచ్ జీలు, అంగన్ వాడీలు, ఆశా కార్యకర్తలు, పారిశుధ్య, అర్బన్ మలేరియా కార్మికులు మొక్కలు నాటడంలో భాగస్వాములయ్యారు. స్థినిక కార్పొరేటర్ తో కలిసి ప్రతి రోజూ ర్యాలీలు, శ్రమ దానం, పారిశుధ్య పనులు చేపట్టారు. కాని ఇంటికో ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేస్తామని ప్రకటించిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. రోజూ వారీగానే మురుగు కాలువలను శుభ్రం చేశారు. అయితే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో నిధుల లేమి కొట్టొచ్చినట్లు కనిపిచింది. డివిజన్లలో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. మురుగు కాలువలు చెత్తతో నిండిపోయి ఉన్నాయి. వాటిని శుభ్రం చేసే వారే కరువయ్యారు. కొన్ని డివిజన్లలో స్థానిక కార్పొరేటర్ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనలేదన్న విమర్శలున్నాయి. దీంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని మమ. అనిపించారు తప్ప చిత్తశుద్ధితో పనిచేయలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంతో పోల్చితే ఈ ఏడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని తూతూ మంత్రంగానే నిర్వహించారని పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.









# ఆర్వోబీపై గుంతలు ఆదమరిస్తే చింతలు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఎన్నో పోరాటాల ద్వారా అండర్ రైల్వే ప్రాంత ప్రజలు సాధించుకున్న 'వై' ఆకారపు బ్రిడ్జి నేడు గుంతల మయంగా దర్శనమిస్తోందని 40వ డివిజన్ కార్పొరేటర్, ఆర్వోబీ పరిరక్షణ సమితి కన్వీనర్ మరుపల్ల రవి, 32వ డివిజన్ రిటైర్డ్ టీచర్ రమణ ఆరోపించారు. ఈ బ్రిడ్జిపై నిత్యం వేలాది వాహనములు ప్రయాణిస్తున్నాయని వారు గుర్తు చేశారు. బ్రిడ్జిపై మొత్తం 10 గుంతలు ఏర్పడి, బ్రిడ్జి నిర్మాణంలో ఐరన్ సలాకులు బయటకు తేలి ప్రమాదకరంగా మారాయని ఆరోపించారు. పలువురు ఈ గుంతలలో పడి గాయాలపాలవుతున్నారన్నారు. వర్షాకాలంలో గుంతలలో నీరు నిలిచి ఉండటంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రాత్రి వేళలో ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కేవలం ఐదు వీధి దీపాలు మాత్రమే వెలుగుతున్నాయన్నారు. మిగిలిన 20 దీపాలు వెలుగక పోవడంతో చిమ్మ చీకటిలోనే పాదాచారులు, వాహనదారులు వెళుతున్నారన్నారు. అధికారుల స్పందించి వెంటనే ఆర్వోబీపైనున్న గుంతలను పూడ్చాలని, రాత్రి వేళలో పూర్తిస్థాయిలో లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. లేకుంటే ప్రజల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామని మరుపల్ల రవి హెచ్చరించారు.







# విభజన హామీలు నెరవేర్చాలి

## అందుకు బీజేపీ ఎంపీలు కృషి చేయాలి

## మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చేలా బీజేపీ ఎంపీలు కృషి చేయాలని మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ ఎం.శ్రీనివాస్ రెడ్డి, దిండిగాల రాజేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచినప్పటికీ వారు రాష్ట్రంకోసం ఒక్క పనికూడా చేయడం లేదని ఆరోపించారు. కొత్త రైల్వే లైన్ తెలంగాణ ఖనిజ సంపదను గుజరాత్ తరలించేందుకు ఉపయోగపడేదిగా మారకూడదన్నారు. బయ్యారంలో మూడు మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పాదక ఉన్నందున ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనీ గతంలోనే స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదించిందని గుర్తు చేశారు. ఈ ఉక్కు ఫ్యాక్టరీ వస్తే నాలుగు వేల మందికి ప్రత్యక్షంగా, పది వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. పాండురంగ పురం మల్కాన్ గిరి రైల్వే లైన్ దృష్ట్యా వెంటనే బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రధాని మోడీ చర్యలు చేపట్టాలన్నారు. బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తేనే ఈ రైల్వే లైన్ తెలంగాణకు ఉపయోగపడుతుందన్నారు.

## కుశాల్ ఫౌండేషన్ నృత్య ప్రదర్శనలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శ్రీ హనుమద్గిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కాపువాడ హనుమకొండలో పవిత్ర శ్రావణమాసం సందర్భంగా కుశాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య రవళి కళాక్షేత్రం హనుమకొండ వ్యవస్థాపకులు ఎం.పరమేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థినిలు అద్వైత, కుసుమ శ్రీ హర్షిత, గాయత్రి ఆశ్రిత, తదితరుల చే నృత్య ప్రదర్శనలు జరిగాయి. విచ్చేసిన భక్తులు స్వామివారి దర్శనానంతరం ఈ కార్యక్రమాలను తిలకించారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**వరంగల్ వాయిస్, మల్హర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూరు గ్రామానికి చెందిన జై హనుమాన్ ఫెర్టిలైజర్ షాప్ యజమాని చెలిమల వెంకట్ రెడ్డి(36) శుక్రవారం రాత్రి విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో తన ఇంటి వద్ద మోటార్ స్టార్టర్ ఆన్ చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనతో కొయ్యూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలరు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కొయ్యూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మహదేవ పూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఒడ్డెపల్లి రాజపోశయ్య అనారోగ్యంతో మృతి చెందగా శనివారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శాయంపేట మండల మాజీ అధ్యక్షుడు ఆకుతోట సమ్మిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ పోరండ్ల చరణ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.3,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ డైరెక్టర్ బొమ్మెన రమేష్, మాజీ వార్డు సభ్యులు ఒడ్డెపల్లి రాజేందర్, నోముల వనమ్మ రవి, ఏకెల్లి రాజయ్య, గాజర్ల శ్రీనివాస్, కొయ్యడ విజయ్, గ్రామ పెద్దలు శేషాల శ్రీనివాస్, పల్లె లింగయ్య, మడికొండ కుమార్, కళ్లెపు సాంబయ్య, ఒడ్డెపల్లి ఐలయ్య, గ్రామ యువకులు ఏకెల్లి సందీప్, ఒడ్డెపల్లి అర్జున్, జన్ను అఖిల్, జన్ను వినోద్, ఒడ్డెపల్లి దేవేందర్, అర్షం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఈఓ పోస్టులలో ఉపాధ్యాయులనే నియమించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వ తలపెట్టిన ఎంపీఈఓ పోస్టులు అన్నింటిని ప్రభుత్వ యాజమాన్య ఉపాధ్యాయులతో మాత్రమే నియామకం జరపాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్ కోరారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసి ప్రెస్ మీట్ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గ రవి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గుజ్జ వెంకటేశం, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి పరమేశ్వర్, మామిడాల రాజేంద్రన్, ఆకోజు కిరణ్ పాల్గొన్నారు.

# 14న కార్మికుల నైట్ విజిల్

### జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పిలుపు




**వరంగల్ వాయిస్, హణుమకొండ :** ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ శివానగర్ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐఎఫ్ టీయూ జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి పుల్ల రమేష్, ఏఐసీసీ టు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఏఐటీసీయూ జిల్లా కార్యదర్శి సుంచు జగదీశ్వర్, టీఎన్ టీ యూసీ కుసుమ శ్యామ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్న దానికి వ్యతిరేకంగా, ఆగస్టు 14న ఖిలా వరంగల్ తూర్పు కోటలో అన్ని రంగాల కార్మికుల ఆధ్వర్యంలో నైట్ విజిల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరుకావాలని, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్యంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని, ఆగస్టు 9న 1942లో ఈ దేశాన్ని వదిలి వెళ్లండని, తెల్లదొరలకు పిలిపిస్తే, నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ, పరచి విదేశీ గుత్త పెట్టబడి దారి కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా కొనసాగించడానికి వందరోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అందుకే తమకు ప్రజలు అధికారాన్ని కట్టబెట్టారని మోడీ ప్రభుత్వం చాటుకుంటుంది. నాలుగు లేబర్ కోడ్లను పెట్టుబడుదారులకు యాజమాన్లకు అనుకూలంగా చట్టాలు చేయడం, భారతీయ నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ ద్వారా పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించే చర్యలు వేగవంతం చేసింది. పరిపాలనలోకి వచ్చిన 20 రోజుల్లోనే మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎనిమిది మంది మైనార్టీ మతస్తుల మీద మూక దాడులుకు దిగడం ద్వారా ఆర్ఎస్ఎస్ దాని హిందుత్వ మత శక్తులు, తమ మత విద్వేష కార్యక్రమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణలో భాగంగా సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించింది. మన ఓట్లతో తెలంగాణ నుంచి పార్లమెంటుకు వెళ్లిన కిషన్ రెడ్డి బొగ్గు బ్లాక్ ల మంత్రిగా ఉండి తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను వేలం పాట పాడటం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. ఆగస్టు 14న నైట్ విజిల్ కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, దామర కృష్ణ, ఎండీ యాకూబ్, ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు పసునూరు రాజు తదితరులు పాల్గొన్నారు.


## అనాథ పిల్లలకు ఇంటి నిర్మాణం

### భూమి పూజ చేసిన అయిలి మారుతి



**వరంగల్ వాయిస్, చిట్యాల :** చిట్యాల మండలం, పాసిగడ్డ తాండ గ్రామానికి చెందిన భూక్య వసంత భర్త భూక్య సురేష్ వీరు గత ఆరు సంవత్సరాల క్రితం పేదరికం వల్ల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. అప్పటి నుంచి వారి నలుగురు పిల్లలు అనాథలుగా మారారు. ఇటీవల వారి పాత ఇల్లు కూడా వర్షాల వల్ల కూలిపోవడంతో వారి పరిస్థితి గూడు చెదిరిన పక్షులాగా అయ్యింది. ఈ విషయం పలు పత్రికలలో రావడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ఆ అనాథ పిల్లలకు ఇల్లు కటిస్తానని భరోసా కల్పించారు. అలాగే, శనివారం ఆ అనాథ పిల్లలకు ఇల్లు కట్టించడానికి భూమి పూజ చేసి ఇంటి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ చిట్యాల మండల ఇంచార్జి లౌడియా రాజునాయక్, ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ ఇంచార్జి చింతకింది రాజు, డైరెక్టర్ శీలం అనిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిల్ల మహేందర్‌కు సినారె పురస్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, ఉపాధ్యాయుడు బిల్ల మహేందర్ మహాకవి సినారే కళా పీఠం సంస్థ నుంచి రాష్ట్రస్థాయి సినారె పురస్కారాన్ని అందుకున్నాడు. శనివారం హైదరాబాద్‌లో సినారే కళా పీఠం సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ తొలి సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షుడు డా.నందిని సిద్ధారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లేల చిన్నారెడ్డి మహేందర్‌కు అవార్డును అందజేశారు. ప్రతి సంవత్సరం డా.సి.నారాయణరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన వారిని ఎంపిక చేసి ఈ పురస్కారాన్ని అందిస్తున్నారు. దానిలో భాగంగా జిల్లా నుంచి మహేందర్‌కు ఈ పురస్కారం లభించింది. ఈ సమావేశంలో సంస్థ అధ్యక్షుడు మల్లెకేడి రాములు, తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షుడు డా.గంటా జలంధర్ రెడ్డి, తేజ సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు డా.పోరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు. మహేందర్ కు పురస్కారం లభించడం పట్ల ఓరుగల్లు కవులు, రచయితలు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డి పాలన నిరుద్యోగులకు స్వర్ణ యుగం

### కోటూరి మానవతరాయ్



**వరంగల్ వాయిస్, కేయూ :** పొరుగు సేవల సంస్థల దోపిడీ బారి నుంచి పొరుగు సేవల ఉద్యోగులను కాపాడాలని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మధ్యాహ్నం కాకతీయ విశ్వవిద్యాలయంలో నిరుద్యోగ జేసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మానవతారాయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఒక లక్ష 45 వేలమంది పొరుగు సేవల సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. వీరంతా పొరుగు సేవల సంస్థల చేతిలో అనేక రకాలుగా మోసపోతూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తూ అతి తక్కువ తీవ్ర జాప్యమైన వేతనాలతో త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నారని వెల్లడించారు. పొరుగు సేవల సంస్థలను తక్షణమే రద్దుచేసి పొరుగు సేవల సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వ పరిధిలో చట్టబద్ధమైన సంస్థను(కార్పొరేషన్) రూపొందించాలని పేర్కొన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి రెండు లక్షల కొలువుల భర్తీ, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, రైతన్నలకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన నిరుద్యోగుల సబ్బండ వర్గాల స్వర్ణ యుగంగా మారిందని మానవతారాయ్ కీర్తించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 29 ద్వారా రిజర్వేషన్ వర్గాల వారికి అత్యధిక లాభం ఉందన్నారు. కేసీఆర్ తెచ్చిన జీవో నెంబర్ 55 ద్వారా రిజర్వేషన్ వర్గాల వారికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవరైనా బహిరంగ చర్చకు వస్తే తాను సిద్ధమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ విద్యార్థి యువతలో నైపుణ్య అభివృద్ధి జరుగుతుందని తద్వారా తక్షణమే ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురాసి కృష్ణ, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేయూ పరిశోధన విద్యార్థి తాళ్లపల్లి నరేష్ గౌడ్, కేయూ పరిశోధక విద్యార్థులు గుండేటి సుమన్, నిరుద్యోగ జేఏసీ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి అభిరామ రమేష్, పల్లె శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా

## వల్లకాటి రాజ్ కుమార్



**వరంగల్ వాయిస్, సంగెం :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా వల్లకాటి రాజ్ కుమార్ గత నెల 29న నామినేషన్ వేసి నేడు వరంగల్ జిల్లా సంగెం మండలంలోని పద్మశాలి కులస్తులను కలుసుకోవటం జరిగింది. సంగెం పద్మశాలి భవనంలో సంగెం మండలం అధ్యక్షుడు కందగట్ల నరహరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వల్లకాటి రాజ్ కుమార్ మాట్లాడుతూ నన్ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఓటు వేసి గెలిపించాలన్నారు. నేను పద్మశాలీల అభివృద్ధి, యూనిటీ కోసం పని చేస్తానని తెలిపారు. రామ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొంది రాష్ట్రంలోనే పద్మశాలి కులసంఘం రాష్ట్ర ఎన్నికలు ప్రజాసామ్యంగా సుమారు 50,000 మంది పద్మశాలి ఓటర్లుగా నమోదై ఉన్నారని తెలిపారు. తనను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకుంటే రామ శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిస్తానన్నారు. సంగెం మండలంలో 630 మంది పద్మశాలి ఓటర్లు ఉన్నారని, మీరందరూ సీరియల్ నంబర్ 2 మగ్గం గుర్తుకు ఓటు వేసి గివిపించాలని వల్లకాటి రాజ్ కుమార్ అభ్యర్థించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, జిల్లా కేంద్రాలలో పద్మశాలి భవనాల నిర్మాణానికి కృషిజేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు 101 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నే శరత్ బాబు వరంగల్ పద్మశాలి అధ్యక్షుడు, వేముల బలరాజ్ జనగాం అధ్యక్షుడు, చంద మల్లయ్య హనుమకొండ అధ్యక్షుడు, మచ్చ సుధాకర్ రావు రంగారెడ్డి అధ్యక్షుడు, అప్పం శ్రీనివాస్ సూర్యాపేట అధ్యక్షుడు, వేముల వెంకన్న మహబూబాద్ అద్యక్షుడు, కేడిక్యాల సమ్మయ్య, భద్రాద్రి కొత్తగూడెం అధ్యక్షుడు, అడిచర్ల శ్రీనివాస్ కరీంనగర్ అధ్యక్షుడు, గూడ వెంకట స్వామి షాద్ నగర్ అధ్యక్షుడు, సంగెం మండలం బిట్ల సత్యనారాయణ, ఇప్పకాయల మనోహర్, అనుమాండ్ల రమేష్, చిందం వేరస్వామి, బూర ప్రకాష్, కొంతం వేణు, కందకట్ల వెంకన్న ,సంపత్, బిట్లరామకృష్ణ, లక్ష్మణ్, లక్ష్మి నర్సయ్య, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్క శంకరయ్య అనారోగ్యంతో శుక్రవారం మరణించగా విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి ఆయన స్వగృహానికి చేరుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుమారులు లక్క కుమారస్వామి లక్క విజయ్ లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ వీరా రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, అక్కల్ చెడ గ్రామ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఎంపీటీసీ రమ బాయి మైబు సింగ్ రాథోడ్, నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరే కుమారస్వామి, కుండే కుమారస్వామి, జోరు వీరయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, పులిశెరు రాజేందర్, మహేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షుడు షేక్ కయాజ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్, నాయకులు తోట రాము, ప్రతాప్ రెడ్డి, కంది నారాయణ రెడ్డి, బోనగిరి సారయ్య, ఆకుల అశోక్, చేవ్వ వెంకన్న, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు, కోల విజయ్, కోరే కట్టయ్య, మౌనిక్ రెడ్డి, దేవా తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానానికి ముందుకు రావాలి

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



**వరంగల్ వాయిస్, మానుకోట :** అవయవ దానానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, దేశంలోనే అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలపడానికి కృషి చేసిన సంస్థలకు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో అవయవ దానంపై ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించి, శరీర అవయవ దానం విషయంలో వివిధ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర నేత్ర, అవయవ, శరీర దాతల సంఘం (టీఈఓబీడీఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించగా, వివరాలు తెలుసుకొని సానుకూలంగా స్పందించారు.

# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు




**వరంగల్ వాయిస్, వేలేరు :** మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రహర్షిత్ ఉద్బోధించారు. వేలేరు మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి డాక్టర్ ప్రహర్షిత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాల్సిన నేటి యువత డ్రగ్స్ కు బానిసై జీవితాన్ని సర్వ నాశనం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. కౌమర దశలో కొత్త ఆనందాలను వెతుక్కోవడం కోసం క్రమంగా డ్రగ్స్ కు అలవాటు పడుతున్నారన్నారు. అది కాస్తా వ్యసనంగా మారి సంఘ విద్రోహ శక్తులుగా తయారవుతున్నారు. ఎక్సైజ్ సీఐ వి.చంద్రమోహన్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే మాకు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ.మమత, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ కే మహేందర్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నంగా డ్రైనేజీ వ్యవస్థ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కొండంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కుంభంపల్లి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలో చెత్త పేరుకుపోయి పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో డ్రైనేజీ నీరు ఇళ్ల పక్క నుంచి ప్రవహిస్తుంది. సర్పంచుల పదవి కాలం ముగిసినప్పటి నుంచి గ్రామం వైపు కన్నెత్తి చూసిన వారు లేరని, ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రామచంద్ర రావు మృతిపై తాటిపాముల వెంకట్రాములు సంతాపం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం కార్యదర్శిగా, కోశాధికారిగా సుదీర్ఘకాలం పనిచేసి విశేష సేవలు అందించిన కామ్రేడ్ డీఎస్.రామచంద్రరావు శనివారం హైదరాబాదులో మృతి చెందడం అత్యంత బాధాకరమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. గత 50ఏండ్లుగా వారితో నాకున్న అనుబంధం మరచిపోలేనిదన్నారు. నిజాయితీకి, నిస్వార్థతకు, నిరాడంబరానికి మారుపేరుగా నిలిచిన రామచంద్రరావు ఉత్తమ కమ్యూనిస్టుగా ఉన్నాడన్నారు. తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన రామచంద్రరావు తన భౌతిక కాయాన్ని హైదరాబాద్ లోని మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులకు ఉపయోగపడేందుకు అప్పగించాలనే ఆయన కోరికను కుటుంబ సభ్యులు నెరవేర్చడం అభినందనీయమన్నారు. నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ నిర్మాణానికి పోరాడటమే వారికి నిజమైన నివాళులు అర్పించినట్లని తెలిపారు.

# మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మండలంలో ఎవరైనా నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజలు శాంతియుత వాతావరణంలో నడుచుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా తనకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాల్లో ముఖ్యంగా గుట్కా, గుడుంబా, గంజాయి వంటి మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. ఎవరైనా గ్రామాల్లో మత్తు పదార్థాలను విక్రయిస్తునట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. గ్రామాల్లో విలేజ్ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని, ప్రతిరోజు గ్రామాల్లో విలేజ్ పోలీస్ అందుబాటులో ఉంటారని తెలిపారు.


# డోర్నకల్ నూతన సీఐగా రాజేష్ బాధ్యతల స్వీకరణ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నూతన సీఐగా రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. తొలుత జనగామలోని లింగాల ఘన్ పూర్ ఎస్ఐగా ఉద్యోగ భాద్యతలు స్వీకరించిన ఆయన నర్మెట్ల, రఘునాథపల్లి, జనగాంలో విధుల నిర్వహించి సీఐగా పదోన్నతి పోందారు. యాన్టీ నార్కోటిక్ విభాగం సీఐగా విధులు నిర్వహించిన అనంతరం బదిలీపై డోర్నకల్ ఎస్ హెచ్ఓగా శనివరం బాధ్యతలు స్వీకరించారు.

# మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలి

## తొర్రూరు విద్యుత్ డీఈ మధుసూదన్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** రైతులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మోటర్లు కాలిపోకుండా ఉండేందుకు మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ శాఖ తొర్రూరు డీఈ మధుసూదన్ సూచించారు. సీఎండీ ఆదేశాల మేరకు శనివారం మరిపెడ మండలంలోని చిల్లంచెర్ల గ్రామంలో విద్యుత్ శాఖ పొలంబాట కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజన్ ఏడీఈ లోక్ నాథ్ రెడ్డితో కలసి డీఈ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తరుచూ హెచ్చుతగ్గులు అవుతుంటాయి. రైతులు కెపాసిటర్లు అమర్చక పోవడంతో మోటార్లతో పాటు ట్రాన్స్ ఫార్మర్స్ పై అధిక భారం పడి కాలిపోతుంటాయన్నారు. అందుకు రైతులు కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు స్టార్టర్లకు ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పంట పొలాలల్లో విద్యుత్ స్తంభాల మధ్య లూజ్ లైన్లు, వంగిన విద్యుత్ పోల్స్ లేకుండా పొలం బాట కార్యక్రమంలో సరిచేయనున్నట్లు తెలిపారు. రైతులు సహకరించాలన్నారు. సీఎండీ ఆదేశాల మేరకు మరిపెడ, ఎల్లంపేట, చిన్నగూడూరు సెక్షన్లలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమంను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట ఏఈ అజయ్, సబ్ ఇంజనీర్ రూబీనా, లైన్ మెన్ వెంకన్న, రైతులు పాల్గొన్నారు.

## బీసీల సత్యాగ్రహ దీక్షలో బొంగు అశోక్ యాదవ్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీల సత్యాగ్రహ దీక్ష హైదరాబాద్‌లోని ఇందిరాగాంధీ పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా పార్టీ ఆఫీసు నుంచి పలువురు బీసీ నాయకులు బయలుదేరి వెళ్లారు. బీసీల సత్యాగ్రహ దీక్షలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్‌తో కలిసి నాలుగో డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లాలోని గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీస్ స్టేషన్ పరిధిలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ విచ్చేసి కొత్తగూడ ఏకలవ్య మోడల్ స్కూల్ లో క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేజిపై జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఏకలవ్య స్కూల్ విద్యార్థినిలా నృత్యప్రదర్శన తిలకించారు. అనంతరం వాలీబాల్ టీం సభ్యులను పరిచయం చేసుకొని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలలో క్రీడోత్సవంలో పాల్గొని టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేశామన్నారు. యువత గంజాయి లాంటి మత్తుపదార్థాల బారిన పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళా నిర్వహించనున్నామని, అర్హత కలిగిన యువతి యువకులు పాల్గొనవచ్చు అని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్‌శాఖ తరపున డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరుగుతుంది, ఈ పోటీలో పాల్గొని తెలిపిన అంశాల పై స్కూల్ విద్యార్థులు చిత్రాలు వేసి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమర్పించాలని అన్నారు. స్కూల్ విద్యార్థులు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, నూతన చట్టలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

## ఘనంగా ఆబోప పురస్కార ప్రదానోత్సవ సభ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భీమారంలోని అగస్త్య బ్రాహ్మణ భవనంలో శనివారం ఆబోప ఆధ్వర్యంలో సంగీత సాహిత్య నృత్య కళానిధి పురస్కార ప్రదానోత్సవ సభ ఘనంగా జరిగింది. మోత్కూరు మనోహర్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ సాహితీవేత్త, వక్త ,వ్యక్తిత్వ వికాస నిపుణులు పాలకుర్తి రాంమ్మూర్తికి సాహిత్య కళానిధి, స్వరసుధ సంగీత కళాశాల నిర్వాహకులు కర్ణాటక విద్వాంసురాలు పలిమెల రమాదేవికి సంగీత కళానిధి అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు క్రింద కళాకారులకు రూ.5000 నగదు అందజేసిన పారితోషిక దాతలు డా.మోత్కురు మాణిక్యరావు, మోత్కురు వెంకటరామారావు, మోత్కూరు మధూకర్ రావులకు అధ్యక్షులు మోత్కూరు మనోహర్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగ రాంమ్మూర్తి మాట్లాడుతూ్జానానికి జ్ఞానానికి గల తేడాను వివరించారు. పశుత్వం నుంచి నరత్వం వైపునకు పరివర్తనం చెందే వివేక వికాసజ్ఞాన, జ్ఞాన, విశ్లేషణ, వ్యక్తిత్వ వికాస మార్గాలను విపులంగా విశదీకరించారు. గీతలో శ్రీ కృష్ణుడు తెలిపినట్లు మనల్ని మనమే ఉద్ధరించుకోవాలన్నారు. నేను గొప్ప అనుకోవడంలో తప్పులేదని, నేనే గొప్ప అనుకున్నపుడే పతనం ప్రారంభమౌతుందని అన్నారు. మన ప్రవర్తన, మంచి అలవాట్లు, మన వంశకీర్తిని, తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను నిలబెట్టగలవని తెలిపారు. అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ డా.ఎన్ వీఎన్ చారి మాట్లాడుతూ సంగీత, సాహిత్య, నృత్యకళలకు గల అవినాభావ సంబంధాన్ని వివరించారు. రమాదేవి మాట్లాడుతూ చిన్నపుడు తమ గురువులను భక్తిభావంతో చూసేవారమని, వారి ఆశీస్సులతో సంగీత సాధన చేసి స్వరసుధ సంగీత కళాశాలను స్థాపించడం, 2700 మంది శిష్యులకు సంగీతంలో శిక్షణ ఇవ్వడం తనకు భగవంతుడు కల్పించిన గొప్ప అవకాశమని తెలిపారు. ఈసభలో ఆత్మీయ అతిథిగా మోత్కూరు వెంకటరామారావు పాల్గొనగా, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, పాలకుర్తి దినకర్ చకిలం సుధాకర్ రావు ప్రసంగించారు. ఈ సభలో ఆబోప కార్యదర్శి మండువ నరసింహారావు, కోశాధికారి చిట్టంపల్లి రవీందర్ రావు లక్ష్మి నరసింహమూర్తి, రామలింగేశ్వర్ రావు, సుదర్శన్ రావు, మహేందర్ రావు, చంద్రకాంత్, శ్రీనివాసరావు, సుధాకర్ రావు, ప్రవీణ్, ప్రదీప్, శ్రీకాంత్, వెంకట్, నాగేశ్వర్ రావు, మహిళా సభ్యులు శ్రీదేవి, సత్యవతి, అమృతవర్షిణి, ఇందిర, గిరిజ, సుమన, సుస్మిత, నివేదిత, షణ్ముఖ, మధూలిక, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప ప్రాణం కాపాడలేని చేతకాని ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఎంజీఎం ఆసుపత్రిలో మూడు రోజుల పసిపాపను కుక్కలు పీక్కుతిని మృతి చెందడంతో శనివారం తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యుడు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ప్రధాన గేట్ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ నిన్న జరిగిన ఈ పసిపాప ఘటన చాలా బాధాకరమన్నారు. ఎంజీఎంలో మౌళిక సదుపాయాలపై శ్రద్ధ పెట్టకుండా ఉండడం వల్లనే ఇలాంటి సంఘటన జరిగింది. అంతే కాకుండా ఈ సంఘటన ఎంజీఎంలోనే జరిగిన కూడా ఇది ఎంజీఎం ఆసుపత్రిలో జరుగలేదని దాటవేస్తున్న సూపరింటెండెంట్ ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మల్టీసూపర్ స్పెషలిటీ ఆసుపత్రిలో కూడా వెంటనే సౌకర్యాలు కల్పించి సేవలు ప్రారంభించాలన్నారు. సీసీ కెమెరాలు నిరూపయోగంగా ఉన్నాయని, వాటికి వెంటనే మరమ్మత్తులు చేసి కొనసాగించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, ఇది పేద ప్రజలు ఉండే ప్రాంతం అలాంటి, ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఆసుపత్రిలో డాక్టర్స్ విధులకు హాజరై బయోమెట్రిక్ పెట్టి వెళితే ఈ ఆసుపత్రి లో సేవలు జరుగకుండా ఉంటే పట్టించుకునే నాథుడే లేదని మండిపడ్డారు. కుక్కలు ఇంత విచక్షణ రహితంగా వస్తున్నాయంటే మున్సిపల్ అధికారులు, మున్సిపల్ శాఖ ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ ఎంజీఎం ఆసుపత్రి సరిపోదని, ముందస్తుగా 24 అంతస్థుల ఆసుపత్రి అత్యంత ఆధునిక సదుపాయాలతో పూజ చేసి పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. అయినా కూడా దాని నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేసిన చరిత్ర ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదని విమర్శించారు. ఎంజీఎం ఆసుపత్రిలో సిబ్బందిని, మౌళిక సదుపాయాలు కల్పించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేకుంటే నిరసన, ధర్నాలు పెద్దఎత్తున నిర్వహిస్తామని నరేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

### సీపీఐ నాయకుల డిమాండ్




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 18వ వార్డులో కూరగాయల మార్కెట్కు కేటాయించిన స్థలంలో కూరగాయల మార్కెట్ లేదా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేష పల్లి నవీన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు రోడ్డులోని గ్రీన్ ల్యాండ్ లో కూరగాయల మార్కెట్ కేటాయించిన స్థలంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు, ఇతర కౌన్సిలర్ల తోటి మార్కెట్ ను ప్రారంభం చేయడం జరిగింది. కొంతకాలంగా అక్కడ ఉన్న ప్రజలు మార్కెట్ లో కూరగాయలు విక్రయించారు. పాత బజార్ వారు కొత్త బజారుకు వచ్చి కూరగాయలు కొనుక్కు పోవాలంటే చాలా ఇబ్బంది పడేవారు.కూరగాయల మార్కెట్ లో కేటాయించిన స్థలంలో బోరింగ్ రిపేర్ సంబంధించినటువంటి సామాన్లు భద్రపరుస్తూ, లైట్స్ రిపేర్ సంబంధించి సామాను భద్రపరచు గది, మెప్మా ఆఫీసుకు కేటాయించడం ఎంతవరకు సరైందో ఆలోచించాలన్నారు. తక్షణమే కూరగాయల మార్కెట్ లో కేటాయించిస్థలాన్ని కూరగాయల మార్కెట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ గా ఏర్పాటు చేయాలన్నారు. 18 వ వార్డులో ఓపెనింగ్ జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేయటం జరిగింది తప్ప అక్కడ అభివృద్ధి పనులు మాత్రం శూన్యమన్నారు. భవాని శంకర్ తండాలోని మలేరియా డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న వారిని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో మాట్లాడి హెల్త్ క్యాంప్ నిర్వహించి వారికి వైద్య సేవలు అందించాలన్నారు. భవాని శంకర్ తండాలో,18 వ వార్డులో కరెంటు పోల్స్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్లను తొలగించి ఇబ్బంది లేకుండా చూడాలని కరెంట్ అధికారులకు తెలియజేశారు. 18 అవార్డులో ముస్లింలకు సంబంధించినటువంటి కబ్రస్తాన్లో మొలచిన పిచ్చి మొక్కలను, తుమ్మ చెట్లను తక్షణమే తొలగించాలని కోరారు. ఇతరుల స్థలాల్లో పెరిగినటు పిచ్చి చెట్లను తొలగించి దోమలు, విష సర్పాలు పాముల నుంచి కాపాడాలన్నారు. దోమల మందు ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేసి ప్రజలు జ్వరాల బారిన పడకుండా చూడాలని కోరారు. కోతులు, కుక్కల నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలన్నారు. రేషపల్లి తరుణ్, మంద అభిలాష్, ఆర్ సాయి, శంకర్, బాలు, ధ్వలి, ప్రమీ వర్షిత్ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సూర్య చంద్రులు, భూమి, ఆకాశం ఉన్నంతవరకు నిత్యం వంటకాలలో నూనె అవసరం- అది పప్పైనా, చికెన్ అయినా, చట్నీ అయినా - నూటికి 80 శాతం మనం నిత్యం తినే బయట అన్ని ఆహార పదార్థాలు, బేకరీ ఐటమ్స్, స్వీట్స్, మొదలైనవన్నీ కూడా పామాయిల్‌తో వంట చేసేవని అని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అన్నారు. మహబుబాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తృతం సాగు లో ఉంది. జిల్లాలో అనువైన నేలలు, వాతావరణ పరిస్థితులు ఆయిల్ పామ్ సాగు కు అనుకూలంగా ఉన్నాయి. ప్రతి ఏటా ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలు పైగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి పామాయిల్ నూనె దిగుమతి చేసుకుంటుంది. మన దగ్గర పండే వేరుశనగ, ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, ఆవాలు, కుసుమలు తదితర నూనె గింజల పంటల నుంచి నూనె రూపంలో 300 (మూడు వందలు) కేజీలు మాత్రమే ఒక ఎకరానికి దిగుబడి వస్తుంది. ఆయిల్ పామ్ తోటతో ఒక ఎకరానికి 2000 (రెండు వేలు )కేజీల నూనె దిగుబడి వస్తుంది. మన జనాభా ప్రకారం మన రోజువారీ అవసరాల కోసం ఒక సగటు మనిషి సంవత్సరానికి 10 (పది)కేజీలు నూనె పైగా వినియోగిస్తున్నారు. మనం స్వయం సమృద్ధి సాధించుటకు అందరికీ అందుబాటులో అత్యధిక పోషక విలువలు ఉన్న సురక్షితమైన పామాయిల్ అందుబాటులో ఉంచుటకు, విదేశీ మారకద్రవ్య ఖర్చు తగ్గించుటకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు ను “ఎకరానికి 50 వేల రూపాయలు పైగా మొక్కలు, బిందు సేద్యం, యాజమాన్యం, అంతర పంటల సాగులకు కలిపి నాలుగు సంవత్సరాలకు రాయితీ కల్పించి ప్రోత్సహిస్తుంది. ఆయిల్ పామ్ టన్ను గెలల ధర రూ.13, 820/- ఉన్నది. ఇప్పటివరకు గత నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు 10,000 (పది వేలు) రూపాయలకు పడిపోలేదు. ప్రభుత్వం 15,000 (పదిహేను) రూపాయలు పైగా ఒకటన్నుకు ధర ఇవ్వడానికి సన్నద్ధంగా ఉంది. 2022 సంవత్సరంలో ఉక్రెయిన్ -రష్యా యుద్ధం వలన ప్రొద్దుతిరుగుడు నూనె దిగుమతి కాలేదు. కాబట్టి, ఆ సమయంలో ముడి పామాయిల్ ధర పెరగడం వలన ఒక టన్ను ఆయిల్ పామ్ గెలల ధర 20000(ఇరవై) రూపాయలు పైగా కొన్ని నెలలు మాత్రమే ఆ సమయంలో ఉంది. కనుక రైతాంగం బై బ్యాక్, మార్కెటింగ్, ప్రాసెసింగ్, రవాణా, ఆయిల్ పామ్ చట్టం తదితర వసతులు ఉన్న ఆయిల్ పామ్ పంట సాగు చేసి, పంట మార్పిడి ద్వారా సమస్త రైతులందరూ ఒక ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం ఉన్నదని ఆర్థికంగా ఎదగాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న ఒక ప్రకటనలో మహబూబాబాద్ జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.

వరంగల్ వాయిస్ Evening Daily
శనివారం 10, ఆగస్టు 2024
www.warangalvoice.net

# విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలే ధ్యేయం

## 12 నుంచి ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలు

### జిల్లా కార్యదర్శి జిల్లా ప్రధాన ల్యాదళ్ల శరత్




**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలే ఏఐఎస్ఎఫ్ ధ్యేయమని అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శిల్యాదళ్ల శరత్ అన్నారు. శనివారం పోచమ్మమైదాన్ రోడ్డలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ల్యాదళ్ల శరత్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందన్నారు. ఆగస్టు 12 నుంచి 31 వరకు ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నామని వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయీకరణకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని, మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆగస్టు 12న విద్యాసంస్థల వద్ద ఏఐఎస్ఎఫ్ శ్వేత అరుణ పతాకాలను ఎగురవేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో, కార్పొరేట్ విద్య వ్యవస్థ పాలకుల అనాలోచిత సంస్కరణ పై మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలన్నారు. స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నో నగరంలో ఏర్పడి నేటికీ 88సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ వసంతాలు అడిగిపెట్టి సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. మెకాలే విద్యా విధానం మాకొద్దంటూ విద్య రంగంలో సంస్కరణ కోసం పోరాడి కొఠారి కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్ దే అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మకమైనది అన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని ధ్వంసం చేసే కుట్రలను తిప్పికొడతామన్నారు. ఈనెల 12 నుంచి 31 వరకు జరిగే ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాలను విద్యార్థులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మౌటం శివ కుమార్, రాజు, అభిరామ్, ప్రభాస్, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు అత్యున్నత స్థానాలకు ఎదగాలి

### ఎస్సైని సత్కరించిన పద్మశాలి సంఘం నేతలు




**వరంగల్ వాయిస్, చిల్పూర్ :** పద్మశాలీలు భవిష్యత్తులో సమాజ సేవ చేసే స్థాయికి ఎదిగి సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ జాతీయ ఐక్యవేదిక ఇంచార్జి గజ్జల దామోదర్ నేత పిలుపునిచ్చారు. శనివారం చిల్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా సబ్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ ను పద్మశాలి సంఘం నేతలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదిగి పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని వారు కోరారు. పద్మశాలి సామాజిక వర్గంలో పుట్టి కష్టపడి ఉన్నత చదువు చదివి సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎదిగిన నవీన్ కుమార్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల జాతీయ ఐక్యవేదిక అధ్యక్షుడు బండ రాజ్ కుమార్ నేత, తుడి శ్రీధర్ నేత, యువత నియోజకవర్గ ఇంచార్జి పేరాల నాగభూషణం నేత తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర, శరీర, అవయవ దానంపై అవగాహన




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేత్ర, శరీర అవయవ దానం మీద అవగాహన ముఖ్యమని నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ గంజి ఈశ్వర్ లింగం అన్నారు. భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలోని తేజస్విని గాంధీ కాలేజీలో జిల్లా కన్వీనర్ కామిడి సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా అవగాహన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్ర శరీర అవయవ దానం చేయడానికి ముందుకు రావాలన్నారు. తెలంగాణ నేత్ర, శరీర, అవయవ దాతల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చల్లా రాం కళ్యాణ్, భూపాల్ పల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి ప్రోగ్రామింగ్ అధికారి ఉమా దేవి, ఐఎన్ టీయూసీ నాయకులు రాజు కుమార్, రాష్ట్ర ఉమ్మడి జిల్లా బాధ్యులు గోల సత్య నారాయణ, డా.ఆడేపు రాజేంద్ర ప్రసాద్, రాజ మౌళి, రవి వర్మ, గోవర్ధన్, ఉపేందర్ రెడ్డి, మండల రవీందర్ రెడ్డి, బిల్లా రాజిరెడ్డి, రాజు, కొలుగూరి సంజీవ రావు, చంద్ర మౌళి, పద్మ, వెంకన్న, బండ సాయి రెడ్డి, జన విజ్ఞాన వేదిక నుంచి సాంబయ్య, ఉద్యోగులు, ఉపాధ్యాయ, సింగరేణి కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు. గొల్ల బుద్ధారం ప్రధానోపాధ్యాయులు మండల రవీందర్ రెడ్డి, బిల్లా రాజి రెడ్డి, సంజీవ రావు కాకతీయ మెడికల్ కళాశాలకు తమ అంగీకార పత్రాలు అందజేశారు..

## సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా భూక్య సురేష్ నాయక్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** సేవాలాల్ సేనా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా భూక్య సురేష్ నాయక్ ను 2వ సారి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ నియమించారు. సురేష్ నాయక్ జిల్లాలోనీ లంబాడీల హక్కుల సాధనకు చేసిన పోరాట ఫలితంగా ఈనెల 9న హైదరాబాదులోని జగ్జీవన్ రావు భవనంలో జరిగిన గిరిజన మహాసభలో జిల్లాలోని లంబాడి కులస్తుల కోరిక మేరకు నియమించి, నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో లంబాడి కులస్తులకు తాను చేసిన సేవలు గుర్తించి రెండవసారి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు రాంబాబు నాయక్ తో పాటు రాష్ట్ర నాయకత్వానికి, జిల్లాలోని సేవాలాల్ సేన అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ధరావత శారద భాయి, జిల్లాలోని సేవాలాల్ సేన అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న బీసీ డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ పిలుపు మేరకు ఆగస్టు 12న బీసీ డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలను అందజేసి జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బీసీల సమస్యల పరిష్కారానికై దేశ జనగణనలో బీసీ కుల గణన జరపాలని, చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్ల రూపాయల బీసీల సమగ్ర సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు జరపాలని, యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రంలో బీసీ కుల గణన జరపాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని, సంవత్సరానికి రూ.20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఖర్చు చేయాలని, దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని, బీసీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు రియింబర్స్ మెంట్, పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్ల సాధనకై ఆగస్టు 12న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్ల ద్వారా వినతిపత్రాలు అందజేయాలని వెంకట్రాములు బీసీ హక్కుల సాధన సమితి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

# నిబంధనల పేరుతో రుణమాఫీలో రైతులకు ఇక్కట్లు

### బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు



**వరంగల్ వాయిస్, దామెర :** రైతు రుణమాఫీపై బీజేపీ ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీలలో జిల్లాల వారీగా బీజేపీ రైతు రచ్చబండ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా శనివారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం పరిధిలోని దామెర మండలంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్వర్యంలో బీజేపీ రైతు రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ శ్రీ రాంచందర్ రావు, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు వద్ద రుణమాఫీ కానీ రైతులు తమ గోడు వెళ్లబోసుకుంటూ బ్యాంకు అధికారులు, వ్యవసాయ అధికారులు వివిధ కారణాలతో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం చేయడం వల్ల చిన్నచిన్న తప్పులను కూడా పెద్దవిగా చూపెడుతూ ప్రభుత్వం నుంచి రావాల్సిన రుణమాఫీ మొత్తం వారి ఖాతాలో జమ కాకుండా అధికారులు ఇబ్బందికి గురి చేస్తున్నారు. కాబట్టి, దీనికి ప్రత్యేక అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం ఆగస్టు 20 వరకు వివిధ గ్రామాలలో జరుగుతుంది. ఈ సందర్భంగా విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి, ఆంక్షల పేరుతో పూర్తిస్థాయిలో అమలు చేయకుండా మోసం చేయడంతో, బాధిత రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ జరిగేంతవరకు బీజేపీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంతి లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు గన్ను సతీష్, వేల్పుల రాజ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గండు సారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సింగవేన రవీందర్ యాదవ్, తక్కలపల్లి అమృత రావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిడి మహేందర్ రెడ్డి, మధుకర్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధులు గంకిడి బుచ్చిరెడ్డి, పెద్ది కిషన్ రెడ్డి, రాములు, రాజేష్, రాజమౌళి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు కొట్టె రమేష్, డెంగి నవీన్, బత్తుల సుమంత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ప్రారంభం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి టౌన్ ప్రాంతంలోని బీసీ కాలనీలో సుమారు రూ.3 లక్షల సీడీఎఫ్ నిధులతో 80 మీటర్ల రోడ్డుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, టౌన్, జిల్లా, మండల గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శ ..

పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఒగ్గుల చిలకమ్మ గారి భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం చింత నెక్కొండ గ్రామానికి చెందిన కూడికాల సరోజన అనారోగ్యంతో మరణించడంతో నేడు ఆమె భౌతిక దేహానికి నివాళు లర్పించారు. ఎమ్మెల్యేవెంట పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు మాసాని సువార్త, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్లామర్ డోస్ పెంచిన ఐశ్వర్య





దక్షిణ భారత చిత్రపరిశ్రమలో ప్రతి ఒక్కరికీ బాగా పరిచయమున్న హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ .కెరీర్ ఆరంభంలో హోమ్లీ గర్ల్‌గా ముద్ర వేసుకున్న ఈమె.. ఇపుడు గ్లామర్ డోస్ పెంచి ప్రతి ఒక్కరినీ ఆశ్చపరుస్తున్నారు. పా. రంజిత్ దర్శకత్వంలో 2011లో వచ్చిన 'అట్టకత్తి' సినిమాలో ఒక మంచి పాత్ర ద్వారా ఐశ్వర్య రాజేష్ వెండితెరకు పరిచయమయ్యారు. ఆ తర్వాత 'పుత్తగం' సినిమాలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. 'రమ్మీ' సినిమాలో విజయ్ సేతుపతి సరసన నటించారు. అయితే, 'కాక్కాము÷-టటై' సినిమా ఆమె సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌లా నిలిచింది. ఫలితంగా కోలీవుడ్ సరిహద్దులను దాటి తెలుగు, మలయాళ భాషల్లో కూడా వరుస అవకాశాలను సొంతం చేసుకుంటున్నారు. మధ్య లేడీ ఓరియంటెడ్ పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. 'ఫర్హానా'లో ఆమె ఒక ముస్లిం గృహిణిగా, ఇద్దరు పిల్లల తల్లిగా పోషించిన పాత్రకు ప్రశంసలు వచ్చాయి. సినిమాలే కాకుండా ఐశ్వర్య రాజేష్ సోషల్ మీడియాలో సైతం ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు తన తాజా ఫొటోషూట్ ఫొటోలను షేర్ చేస్తూ ఉంటారు. అయితే ఎప్పుడూ కూడా లిమిట్ దాటింది లేదు. కానీ ఇటీవలికాలంలో ఆమెలో చాలా మార్పు కనిపిస్తోంది. ఈ మధ్య ఆమె స్పెషల్ ఫొటో షూట్‌ల పేరుతో ఎక్స్‌పోజ్ చేస్తూ, సోషల్ మీడియాలో ఫొటోలను షేర్ చేస్తున్నారు. దీంతో సినీ ప్రేక్షకులే కాదు ఆమె ఫ్యాన్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. ఎందుకంటే, ఇప్పటి వరకు ఆమె హోమ్లీ గర్ల్ గానే కనిపించింది. ప్రేక్షకులు కూడా ఆమెను అలాగే ఇష్టపడుతూ వచ్చారు. కానీ, ఒక్కసారిగా ఇలా గ్లామర్ టచ్ ఇవ్వడంతో ఆమె ఫ్యాన్సే కాదు, నెటిజన్లు కూడా ఆశ్చర్యపోతున్నారు. మరి కాంపిటేషన్‌లో తనూ ఉండాలని అనుకుంటుందో, లేదంటే గ్లామర్ టచ్ ఇవ్వకుంటే అవకాశాలు రావని అనుకుంటుందో తెలియదు కానీ.. తను కూడా ఎక్స్‌పోజింగ్‌కు రెడీ అన్నట్లుగా సిగ్నల్స్ పంపుతుంది. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫొటోలు ఆ విషయాన్ని చెప్పకనే చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. హోమ్లీని పక్కనెట్టి గ్లామర్‌ని నమ్ముకుంటున్న ఈ భామకు ముందు ముందు ఎలాంటి అవకాశాలు వరిస్తాయో చూడాలి.




# థాంక్స్ చెప్పిన మహేశ్ బాబు




తన అభిమానులను ఉద్దేశించి నటుడు మహేశ్‌బాబు ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శుక్రవారం తన పుట్టినరోజుని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఆయన థాంక్యూ చెప్పారు. 'నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ' అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'లవ్ యూ అన్నా' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. మహేశ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఆయన అభిమానులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భారీ కటౌట్లు ఏర్పాటుచేసి కేకులు కట్ చేసి తమ ప్రేమను చాటుకున్నారు. మరోవైపు, మహేశ్ నటించిన 'మురారి' మూవీ రీ రిలీజ్ అయ్యింది. ఇక, సినిమాల విషయానికి వస్తే.. ఈ ఏడాది ఆరంభంలో 'గుంటూరుకారం'తో ప్రేక్షకులకు వినోదాన్ని అందించారు మహేశ్. ప్రస్తుతం ఆయన తన తదుపరి ప్రాజెక్ట్ కోసం సన్నద్ధమవుతున్నారు. రాజమౌళి దర్శకత్వంలో ఇది తెరకెక్కనుంది. మహేశ్ 29వ చిత్రమిది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించ బోతున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దీనికి 'మహారాజ్' అనే టైటిల్‌ను అనుకుంటున్నట్లు టాక్.

# బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌లో చిరంజీవి

బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షో 'అన్‌స్టాపబుల్'. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో కొత్త సీజన్ కోసం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయి. కొత్త సీజన్ సరికొత్త సర్‌ప్రైజ్‌లతో సిద్ధమవుతోంది. ఇప్పటికే చిత్ర పరిశ్రమలోని కథానాయకులు, దర్శకులు, ఇతర ప్రముఖులతో సందడి చేసిన ఈ షో ఇప్పుడు మరింత జోష్‌తో సాగనుంది. ఈసారి ముఖ్య అతిథిగా అగ్ర కథానాయకుడు చిరంజీవి రాబోతున్నారు. అధికారికంగా ప్రకటన వెలువడటమే తరువాయి. చిరు పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడవచ్చని టాక్ వినిపిస్తోంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చిరంజీవి, బాలకృష్ణలది ప్రత్యేక స్థానం. మాస్ హీరోలుగా వాళ్లకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అలాంటి స్టార్‌లు ఒకే వేదికపై కనిపిస్తే, అభిమానులకు అంతకుమించిన వినోదం ఏముంటుంది. చిరుతో పాటు, మరో అగ్ర కథానాయకుడు నాగార్జున కూడా ఈ సారి పాల్గొంటారని తెలుస్తోంది. వీళ్లతో పాటు, మరికొన్ని సర్‌ప్రైజ్ ఉంటాయని తెలుస్తుంది. దీనిపై 'ఆహా' నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.



# నేడు వరుణ్ తేజ్ మట్కా ఫస్ట్ లుక్ విడుదల




మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణెళిష్ తర్వాత వచ్చిన గని, ఈ3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదు. వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958-1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

వరంగల్ వాయిస్ Evening Daily
శనివారం 10, ఆగస్టు 2024
www.warangalvoice.net



# యోగి రెడ్డికి అశ్రునివాళి





## డేరింగ్ జర్నలిస్టుగా గుర్తింపు

## కన్నీటి పర్యంతమైన బంధువులు, పాత్రికేయులు

## జనగామలో అంత్యక్రియలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కూతురుతో కలిసి యువ జర్నలిస్టు ఆత్మహత్య చేసుకున్న ఘటన హనుమకొండ జిల్లా కేంద్రంలోని బాలసముద్రంలో శుక్రవారం రాత్రి వెలుగు చూసింది. కారణాలేమైనా జర్నలిస్ట్ గట్టి కొప్పుల యోగి రెడ్డి (36), తన కూతురు ఆధ్యారెడ్డి (9)కి ఉరేసి, తాను ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడడం అటు బంధువులతోపాటు పాత్రికేయ లోకాన్ని శోకసంద్రంలో ముంచింది. తొలి వెలుగు యూట్యూబ్ ఛానల్‌లో పనిచేస్తూ ఇటీవలే ఉద్యోగం మానేసిన యోగి రెడ్డి శాటిలైట్ ఛానల్లో పనిచేసేందుకు ప్రయత్నిస్తూనే ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం వనపర్తి గ్రామానికి చెందిన యోగి రెడ్డి వృత్తీ రీత్యా హనుమకొండకు వచ్చి నక్కలగుట్టలో భార్య స్వప్న, కూతురు ఆధ్యారెడ్డితో కలిసి నివాసం ఉంటున్నారు. కూతురు స్థానిక ఎస్ఎంఆర్ స్కూల్లో విద్య నభ్యసిస్తూ అన్నిట్లోనూ టాపర్ గా నిలుస్తోంది. రోజు మాదిరిగానే శుక్రవారం తన కూతురుతో కలిసి ఆఫీస్‌కు చేరుకున్న యోగి ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు తొలుత తన కూతురుకు ఉరి వేశాడు. ఆ తర్వాత పక్కనే ఉన్న ఐరన్ రాడ్ కు తను ఉరి వేసుకున్నాడు. తర్వాత కెమెరా మెన్ వచ్చి చూడగా ఇద్దరూ వేళాడుతూ కనిపించారు. వెంటనే కుంటుంభ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే యోగి ప్రాణాలు కోల్పోగా అపస్మారక స్థితిలో ఉన్న ఆధ్యను కొంతమంది జర్నలిస్టులు, సన్నిహితులు ఓ ప్రైవేట్ అస్పత్రికి తరలించారు. చిన్నారి చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచింది. తండ్రి, కూతురు విగత జీవులుగా మారడంతో జర్నలిస్టు లోకం కన్నీరు మున్నీరుగా విలపించింది. వీరి మృతికి గల కారణాలు తెలియ రాలేదు. అయితే పేదరికంలో మగ్గిన జర్నలిస్ట్ యోగి మానసిక సంఘర్షణతోనే మరణించినట్లుగా తెలుస్తోంది. హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

### ఎంజీఎంలో పోస్ట్ మార్టం..

వర్ధమాన జర్నలిస్ట్ యోగి రెడ్డి, కూతురు ఆధ్యారెడ్డి మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం శనివారం ఉదయం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అనంతరం వీరి పార్థివ దేహాలను హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జర్నలిస్టులు, బంధువులు, మిత్రుల సందర్శనార్థం ఉంచారు. యోగి రెడ్డి అమర్ రహే అంటూ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు నినాదించారు. ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకొని పలువురు జర్నలిస్టులు కన్నీరు కార్చారు. ఈ సందర్భంగా పార్టీవ దేహంపై పడి భార్య స్వప్న రోదించారు. అయ్యో పాపం అంటూ అక్కడివారు కన్నీరు మున్నీరయ్యారు. వరంగల్ ప్రెస్ క్లబ్ శోకసముద్రం అయింది. అనంతరం వీరి అంత్యక్రియలు జనగామలో నిర్వహించారు. జర్నలిస్టు లోకమంతా తరలివచ్చి అశ్రు నివాలులు అర్పించారు. వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నేతలు వీరి మృతి పట్ల ప్రగాడ సంతాపం ప్రకటించారు. కుడా మాజీ చైర్మన్ ఎస్.సుందర్ రాజ్ తన సానుభూతిని వ్యక్తం చేశారు.

### ప్రెస్ క్లబ్‌లో ఘన నివాళి..

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్ట్ యోగి, ఆయన కూతురు ఆద్య మృతదేహాలకు జర్నలిస్టులు ఘన నివాళు లర్పించారు. శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న తొలివెలుగు యూట్యూబ్ ఛానల్ జర్నలిస్ట్ యోగిరెడ్డి అలియాస్ యోగి, ఆయన కూతురు ఆద్య మృతదేహాలకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో శనివారం ఉదయం పోస్ట్ మార్టం జరిగింది. అనంతరం జర్నలిస్టుల సందర్శనార్థం ఇరువురి మృతదేహాలను ప్రత్యేక వాహనంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు తీసుకోచ్చారు. ఎంజీఎం మార్చూరి నుంచి బయలుదేరిన వాహనం ముందు జర్నలిస్టులు జోహార్ యోగి, యోగి అమర్ రహే నినాదాలు చేశారు. వారి ఆత్మలకు శాంతికలగాలని 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం క్లబ్ నుండి ఏకశిలా పార్క్ వరకు ర్యాలీగా వెల్లి ఇరువురి మృతదేహాలను జనగామ తరలించారు. ఈ కార్యక్రమంలో పీవీ కొండల్ రావు, బీఆర్ లెనిన్, గాడిపెల్లి మధు, గడ్డం రాజిరెడ్డి, గడ్డం కేశవమూర్తి, తుమ్మ శ్రీధర్ రెడ్డి, వల్లాల వెంకటరమణ, పిన్నా శివకుమార్, మస్కపురి సుధాకర్, తోట సుధాకర్, పెండ్యాల వేణుమాధవ్, వేముల సదానందం, గుంటి విద్యాసాగర్, పెద్దీష్, రత్నం, అరుణ్ కుమార్, కేకే, దుర్గా ప్రసాద్, పొగాకుల అశోక్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగే శ్రీను, అల్లం రాజేష్ వర్మ, గోకారపు శ్యామ్, బూర్ల నరేందర్, పొడిశెట్టి విష్ణువర్ధన్, సంపేట సుధాకర్, వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, దిలీప్, సీహెచ్ సోమ నరసయ్య, జి.సంపత్ కుమార్, రాజేంద్రప్రసాద్, ప్రమోద్, ఆర్షం రాజ్ కుమార్, మాడ నరసయ్య, సాల్మన్, సోని, కమటం వేణుగోపాల్, అంతడుపుల శ్రీనివాస్, వేణు, జితేందర్, శోభన్, అంజి, సంజీవ్, రాజు, వేణుగోపాల్, ఉస్మాన్ పాషా, బండి పర్వతాలు, రంజిత్, మట్టా దుర్గా ప్రసాద్, తోట తిరుమల్, అంజన్ రావు తో పాటు వివిధ పత్రికల బ్యూరో చీఫ్ లు, స్టాఫ్ రిపోర్టర్లు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లు పాల్గొని నివాళు లర్పించారు.




### రాకేశ్ రెడ్డి నివాళి..

ఆత్మీయుడు, జర్నలిస్ట్ యోగి రెడ్డి, చిన్నారి ఆధ్యల పార్థివ దేహానికి జనగామలోని వారి స్వగృహంలో బీఆర్ ఎస్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎప్పుడూ చలాకీగా, ఉత్సాహంగా మెరుగైన సమాజం కోసం పరితపించే యోగి విగతజీవిగా చూడటం మనసును కలిచివేసిందన్నారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న చిన్నారిని సైతం తనవెంట తీసుకెళ్లడం బాధాకరం అన్నారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు.



### యోగి అంతిమయాత్రలో కావ్య దంపతులు..

జర్నలిస్ట్ యోగి, చిన్నారి ఆధ్య మృతి విషయం తెలుసుకున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జనగామలోని వారి నివాసానికి చేరుకిని వారి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అనంతరం జర్నలిస్ట్ యోగి అంతిమ యాత్రలో భర్త డాక్టర్ నజీర్ తో కలిసి పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com